[redacted]

# ఓ SEX కథ

''కాలేజీల్లో సెక్స్ ఎడ్యుకేషన్ ఉండాలా అక్కర్లేదా?''

''దీనికన్నా ముఖ్యమైన సమస్యలు అనేకం ఉండగా వాటిని ఇగ్నోర్ చేసి ఈ అనవసరమైన సమస్య గురించి ఆలోచించడం దేనికి?''

''ఇది అనవసరమైన సమస్యా?''

''కాదా?''

''ముమ్మాటికీకాదు. సెక్స్ లిటరేచర్... సెక్స్‌సినిమాలు... సెక్స్‌తో కూడిన పాశ్యభాగాలు... ఈ విధంగా మన నిత్య జీవితంతో ముడిపడి ఉన్న సెక్స్‌కి ప్రాధాన్యతలేదంటావా? నీతో వచ్చిన గొప్ప 'డ్రా బ్యాక్ ఇదే!''

''సరే! నీ అభిప్రాయం చెప్పు ముందు''

''సెక్స్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టడం చాలా అవసరం. దీనిగురించి చర్చించుకోటమే మహా పాపమను కుంటూ అదే భ్రమలో మన పిల్లల్నికూడా ముంచుతూ ఈ



విషయంలో ఒక అస్పష్టత నేర్పరిచాం. ఈ అస్పష్టత పట్ల సరయిన అవగాహన లేక ఎన్నెన్నో ఘోరాలు జరుగుతున్నాయి.''

''ఇది ప్రవేశపెడితే జరగవా?''

''బల్లగుద్ది చెపుతున్నాను. జరగవు''

''ఓ.కె.ప్రొసీడ్.

*** ***

''ఏమిటలా ఉన్నావ్?''

''మా అమ్మాయి కాలేజీలో లెక్చరర్‌గా చేరింది''

''మరి... సంతోషించక, అలా ఏడుపు మొహం పెట్టావేం?

''పదిరోజులు తిరక్కుండానే రిజైన్ చేసి కూర్చుంది''

''ఏం?''

''......''

ఎందుకా తటపటాయింపు? చెప్పు. ఏం జరిగింది? ఎందుకు రిజైన్ చేసింది?''

''అది కో ఎడ్యుకేషన్....''

''ఆగాగు. మీ అమ్మాయి రాజారామ్మోహన్ కాలేజీలో చేసిందా లెక్చరర్‌గా?''

''ఔను''

''సర్లే, చెప్పు''

''మా అమ్మాయి సెక్స్ గురించి పాఠాలు చెపుతోంది. లైంగిక కార్యకలాపం గురించి చెపుతుంటే.. ఒక స్టూడెంటు లేచి నిలబడి ''అర్థంకావటంలేదు.ప్రాక్టికల్‌గా చెప్పమన్నాట్ట. సైన్స్ పాఠానికి ఎక్స్పరిమెంట్లు చేసి చూపించటల్లేదా..దీనికెందుకు చూపించరు? అని అడిగాట్ట...

ఇంకోడు లేచొచ్చి ''ఇలా చెయ్యొచ్చా మేడం? అంటూ ఏదో చేసి చూపించబోయాట్ట...

అవమానం భరించలేక, వెంటనే రిజైన్‌చేసి వచ్చేసింది.

''మరి! అవగాహన రావాలి గదా వాళ్ళకి''

''ఏదో! బుద్ధి గడ్డితిని అన్నాలే''

''ఇది ఇంత ఇబ్బందికరమైన సబ్జక్టు కాబట్టే ఇదిలా రహస్యంగా ఉండటంలోనే గొప్ప ఆకర్షణ, గౌరవం ఇమిడి ఉండబట్టే ఆ రోజు నేనలా వాదించాను. కానీ... నువ్వు నన్ను...

''సారీ అంటున్నావుగా!''